


www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శుక్రవారం మే 10 ,2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం – వసంత ఋతువువైశాఖ మాసం – శుక్ల పక్షంతిథి:విదియ ఉ5.45 వరకుతదుపరి తదియ తె4.55 వరకువారం:శుక్రవారం(భృగువాసరే )నక్షత్రం:రోహిణి మ12.35 వరకు యోగం:అతిగండం మ2.03 వరకుకరణం:కౌలువ ఉ5.45 వరకు తదుపరి తైతుల సా5.20 వరకుత తదుపరి గరజి తె4.55 వరకువర్జ్యం:ఉ.శే.వ6.19వరకు సా6.10 – 7.45దుర్ముహూర్తము:ఉ8.06 – 8.57 మ12.20 – 1.11అమృతకాలం:ఉ9.27 – 11.01 మరల తె3.43 – 5.19రాహుకాలం:ఉ10.30 – 12.00యమగండ/కేతుకాలం:మ3.00 – 4.30 సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 213 వైఎస్ఆర్/కడప శుక్రవారం 10 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 213 YSR/KADAPA Friday 10 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం:

### రాహుల్ గాంధీ

నర్సాపూర్: మే 09. (తరణం బ్యూరో)ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు.గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయి.రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా



నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం" అని రాహుల్ గాంధీ తెలిపారు.

## విజయవాడలో మోదీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో..

### జనం బ్రహ్మరథం



విజయవాడ: మే 09. (తరణం బ్యూరో)ఎన్టీఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో ఎన్డీయే కూటమి అగ్రనేతల రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అశేష జనవాహిని మధ్య మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమైన రోడ్ షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.భారీగా తరలివచ్చిన మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులతో బెజవాడ జనసంద్రంగా మారింది. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ అగ్రనేతలు ముందుకు సాగారు. ఎన్డీయే కూటమికి మద్దతుగా రాజధాని రైతులు, మహిళలు బెంజిసర్కిల్ వద్దకు భారీగా తరలివచ్చారు. రోడ్ షో ముగిసిన తర్వాత మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో కూటమి జోష్ పట్ల మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం.

## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు: కేజ్రీవాల్ బెయిల్‌ను వ్యతిరేకించిన ఈడీ

దిల్లీ: మే 09. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ జారీ చేసే అంశంపై సుప్రీంకోర్టు శుక్రవారం (మే 10) ఉత్తర్వులు వెలువరించనుంది.అయితే, దీన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యతిరేకించింది. ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదని తెలిపింది. ఈమేరకు ఈడీ ) డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ నేడు కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేశారు."ఎన్నికల ప్రచారం చేసే హక్కు అనేది.. ప్రాథమిక, రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన హక్కు కిందకు రాదు. మాకు తెలిసినంతవరకు ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడికి ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇవ్వలేదు. చివరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికైనా సరే ఆ వెసులుబాటు లభించలేదు. గతంలో మేం సమన్లు జారీ చేసిన సమయంలోనూ కేజ్రీవాల్ ( ఇలాంటి కారణాలే చూపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల పేరు చెప్పి విచారణకు రాలేదు. గత మూడేళ్లలో 123 ఎన్నికలు జరిగాయి. సంవత్సరమంతా ఏదో ఒకచోట.. ఏవో ఒక ఎన్నికలు ఉంటూనే ఉన్నాయి. ఇలా ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ మంజూరుచేస్తే ఏ రాజకీయ నేతను అరెస్టు చేయలేం. జ్యుడీషియల్ కస్టడీలో

ఉంచలేం" అని ఈడీ తమ అఫిడవిట్‌లో పేర్కొంది.ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేయడం అనేది చట్టపరమైన పాలన, సమానత్వానికి విరుద్ధమని దర్యాప్తు సంస్థ అభిప్రాయపడింది. నేరాలకు పాల్పడే నేతలు ఎన్నికల ముసుగులో విచారణ నుంచి తప్పించుకునేందుకు ఇదో అవకాశంగా మారుతుందని పేర్కొంది. అంతేగాక, ప్రజల్లోకి తప్పుడు సందేశం వెళ్తుందని తెలిపింది. రాజకీయ నాయకులు సామాన్య పౌరుల కంటే ఎక్కువ కాదని, చట్టం ముందు అందరూ సమానమేనని అఫిడవిట్‌లో పేర్కొంది.మద్యం కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్



సుప్రీంకోర్టు )లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున.. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశంపై ధర్మాసనం విచారణ జరిపింది. ఒకవేళ బెయిల్ మంజూరు చేస్తే సీఎంగా అధికారిక విధులు నిర్వహించకూడదని తెలిపింది. దీంతో బెయిల్‌పై ధర్మాసనం సానుకూలంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ పిటిషన్‌పై శుక్రవారం తీర్పు వెలువడనుంది.

## ఒకప్పుడు అన్న కోసం పాదయాత్ర చేశా... ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డా:

### వైఎస్ షర్మిల



పులివెందుల: మే 09. (తరణం బ్యూరో)ఎంపీగా అవినాష్‌రెడ్డి కడప స్టీల్ ప్లాంట్ కోసం ఒక్క ఉద్యమం కూడా చేయలేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. పులివెందులలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు.హత్యలు చేయడానికే అధికారం వాడుకుంటున్నారు. అవినాష్ నిందితుడని సీబీఐ చేసిన ఆరోపణల ప్రకారమే మాట్లాడుతున్నాం. కాల్ రికార్డ్స్, గూగుల్ మ్యాప్స్ వంటి ఆధారాలన్నీ ఉన్నాయి. బాబాయిని చంపిన హంతకులనే సీఎం కాపాడుతున్నారు. జగన్‌కు అధికారమిచ్చింది ఆయన్ను కాపాడటానికేనా? ఒకప్పుడు అన్న కోసం పాదయాత్ర చేశా... ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డా. న్యాయం గెలుస్తుందా? నేరం గెలుస్తుందా? అని ప్రపంచమంతా చూస్తోంది. కడప ప్రజలు న్యాయాన్ని గెలిపించాలని కోరుతున్నా" అని షర్మిల అన్నారు.రేపోమాపో అవినాష్‌రెడ్డి జైలుకు: సునీతతన తండ్రిని దారుణంగా హతమార్చారని మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీత అన్నారు. న్యాయం కోసం పోరాడుతున్నామని చెప్పారు. ఈ పోరాటంలో కోర్టు తీర్పు చాలా ఆలస్యం కావొచ్చన్నారు. ప్రజా తీర్పు పెద్దదని.. దానికోసం షర్మిల ఎంపీగా పోటీ చేస్తున్నారని చెప్పారు. "వైఎస్ అవినాష్‌రెడ్డి రేపో మాపో జైలుకు పోతారు. జైలుకు పోయేవారు కాదు.. జనాల్లో ఉండేవాళ్లు రావాలి. షర్మిలను గెలిపించి వివేకా ఆత్మకు శాంతి కలిగించండి" అని సునీత కోరారు.

## రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి:

### చంద్రబాబు

చీపురుపల్లి: మే 09. (తరణం బ్యూరో)కరెంటు ఛార్జీలు, మద్య నిషేధంపై జవాబు చెప్పిన తర్వాతే జగన్ ఓట్లు అడగాలని తెదేపా అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగించారు.ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స సత్యనారాయణ తాకట్టు పెట్టారని, పదవులన్నీ ఆయన కుటుంబానికేనని విమర్శించారు. మోదీ గురించి బొత్స కాదు.. దమ్ముంటే జగన్ మాట్లాడాలన్నారు. ప్రజల జీవితాలు మార్చేందుకే సూపర్ సిక్స్ తెచ్చామన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టింది నేనే.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత కూటమిదేనని భరోసా ఇచ్చారు. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలోగా నీరిచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బకాయిలతో కలిపి జులైలో రూ.7వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు."ఉత్తరాంధ్ర తెదేపాకు కంచుకోట. ఈ ప్రాంతమంటే ప్రత్యేక అభిమానం. బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది ఎంత.. జగన్ తిన్నదెంత? ఆయన చెప్పినవన్నీ అబద్ధాలే.. ఎప్పుడూ నిజం మాట్లాడరు. వంద సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చిన పార్టీ తెదేపా. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? మీ భూములు, ఆస్తులపై ఎవరి ఫొటో ఉండాలి. భూ పత్రాలపై రాజముద్ర కావాలా.. జగన్ ఫొటో కావాలా? వైకాపాను ఓడిస్తే తప్ప మీ భూములకు భద్రత ఉండదు. సంక్షేమ కార్యక్రమాలు ఏమీ నిలిచిపోవు... మరింత పెంచుతాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి



ప్రజల రుణం తీర్చుకుంటా. మేం వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే. చీపురుపల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసే బాధ్యత నాది. ఎప్పుడూ రైతు సంక్షేమాన్ని పట్టించుకునే పార్టీ మాది. అప్పు తెచ్చి బటన్ నొక్కడం జగన్ పని.. సంపద సృష్టించి పేదలకు పంచడం నా పని. రేపటి కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం గెలవాలి. మీ జీవితాలు, మీ పిల్లల జీవితాలు మార్చే ఆయుధం ఓటు. కూటమి అభ్యర్థులను గెలిపించాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు

## ఏపీలో సంక్షేమ పథకాలకు నిధుల జమ ఎందుకు ఆలస్యమైంది

### ఈసీ




అమరావతి: మే 09 (తరణం బ్యూరో)ఏపీలో సంక్షేమ పథకాల నగదు జమపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. పోలింగ్ ముగిసేవరకు నిధుల జమను వాయిదా వేసింది. ఎన్నికల కోడ్‌కు ముందే వివిధ పథకాల కోసం సీఎం జగన్ బటన్ నొక్కారు.ఎన్నికల ముందు లబ్ధిదారుల ఖాతాల్లో సుమారు రూ.14,165 కోట్లు జమ అయ్యేలా వైకాపా ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. దీనికి ఈసీ అభ్యంతరం తెలిపింది."నిధుల జమ ఎందుకు ఆలస్యమైందో ప్రభుత్వం చెప్పాలి. డీబీటీతో వెంటనే నగదు లబ్ధిదారుల ఖాతాలకు చేరుతున్నా ఎందుకు ఆలస్యమైంది?ప్రచారం ముగిశాక జమ చేసే యత్నం జరుగుతోంది. పోలింగ్‌కు 2 రోజుల ముందువేస్తే కోడ్ ఉల్లంఘనే అవుతుంది" అని ఈసీ పేర్కొంది. ఎన్నికలు పూర్తయ్యాకే ఆ నిధులను జమ చేయాలని.. మే 13న పోలింగ్ ముగిసిన తర్వాత దీనిపై మార్గదర్శకాలు ఇస్తామని ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

10.05_Thur-Tharanam 1-8.qxd 5/9/2024 8:05 PM Page 2



# 31వ డివిజన్ కార్పొరేటర్ విస్తృత ప్రచారం




కడప, కార్పొరేషన్, మ9(తరణం విలేకరి) 31 వ డివిజన్ కార్పొరేటర్ ఆజా 0 తుల్లా ఖాన్ తన డివిజన్లో వైఎస్ఆర్సిపి తరపున విస్తృత ప్రచారం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఓటర్లను కలుస్తూ వైఎస్ఆర్సిపి కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి డిప్యూటీ సీఎం అంజాద్ భాషను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తన డివిజన్లో ప్రతిరోజు అలుపెరుగని ప్రచారం నిర్వహిస్తున్నారు. సచివాలయ కన్వీనర్లను, గృహ సారధులు తోటి గడప గడపలో వైఎస్ఆర్సిపి ఓట్ వేయాలని కోరుతూ మన డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన అంజాద్ భాష అన్నకు, మనకెన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చినటువంటి నాయకుడు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు మన జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కలిసి అందరూ వైఎస్ఆర్సిపి కి మద్దతు ఇచ్చి తిరిగి వైఎస్ఆర్సిపిని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలని కోరారు. సంక్షేమ కార్యక్రమాలు మరల మీకందరికీ అందాలంటే మన జగనన్న ఉ ండాలని అన్నారు వైఎస్ఆర్సిపి. ప్రచారంలో డివిజన్లోనే కాకుండా అన్ని డివిజన్లో కూడా వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తూ అజంతుల్లా ఖాన్ విస్తృత. ప్రచారం చేస్తున్నారు.

# బిసిలు ప్రగతి పదం లోకి వచ్చేలా ముందుండి నడిపిస్తాం.

## బిసి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తాం
## ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా.
## రాజంపేట పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థులు విజయానికి సంపూర్ణ మద్దతు.
## బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ప్రకటన.



మదనపల్లి మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) బిసి ల అభ్యున్నతికి, ప్రగతి కి అండగా నిలిచి మునుండి నడిపిస్తామని ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ప్రకటించారు. గురువారం స్థానిక చౌడేశ్వరి ఆలయం నందు ఎన్డిఏ కూటమి అభ్యర్థులు విజయం కోసం ఎపి బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ల గెలుపు కోసం అమ్మవారి ఆశీస్సులు మెండుగా వుండాలని కోరుతూ శాంతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా షాజహాన్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా షాజహాన్ బాషా కు దుశ్శాలువ, పూల మాల తో సన్మానిస్తు స్వాగతం పలికారు. అలాగే మదనపల్లి నియోజక వర్గం తో పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థులు గెలుపు కోసం ఎన్డిఏ కు సంపూర్ణ మద్దతు బిసిహెచ్పిఎస్ ప్రకటించింది. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ బిసి చిరకాల కోరిక కమ్యూనిటీ భవనం నిర్మాణానికి స్థలం, భ భవనం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం లో బిసి లకు పెద్ద పీట వేస్తామన్నారు. బిసి లకు గ్రామీణ ప్రాంతాల్లో నుండి పట్టణ ప్రజల వరకు ఎవరికీ ఇలాంటి సమస్య వున్నా న్యాయం చేస్తామని చెప్పారు. సమాజం లో బిసి లు తలెత్తుకు తిరిగేలా చేయడమే తన లక్ష్యం అన్నారు. బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి పార్టీ ల కూటమి అభ్యర్థులు కు బిసి ల తరపన సంపూర్ణ మద్దతు ను ప్రకటిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర మరియు రాజంపేట పార్లమెంట్ పరిధిలో అభ్యర్థులు గెలుపే లక్ష్యం గా మద్దతు అందిస్తా మన్నారు. 55 వేల మెజారిటీ తో షాజహాన్ బాషా విజయం సాధించబోతున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగినేని గోవిందు, వెంకటేష్ యాదవ్, వై వి. శేఖర్ నాయుడు, మేకల లక్ష్మీనారాయణ, రామ లింగయ్య, చిన్న రెడ్డెప్ప, మేకల చంద్ర, రెడ్డెప్ప, సుబ్బయ్య, ఆర్.కె.రామకృష్ణ, రామకృష్ణ, నాగేంద్ర, కుమార్, మణి, చంద్రయ్య, వెంకట్రమణ, సుదర్శన్, మణి, లక్ష్మి పతి, గురుమూర్తి లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కూటమి ఎన్నికల ప్రచారాన్ని ప్రజలు నుంచి విశేష స్పందన

## ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి మే 9 తరణం విలేఖరి గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ది ధనబలంమండిపల్లిరాముదుది ప్రజాబలం రాయచోటి ప్రజల ఆశీస్సులతోఎన్నికలకథనరంగంలోదూసుకుపోతున్నమండిపల్లి రాంప్రసాద్ రెడ్డిఈ ఒక్కసారి ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేయడంతో పాటు బంధువులు స్నేహితులు తోనే వేయించి తనను భారీ మెజారిటీతో అసెంబ్లీకి పంపాలని కోరిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితెలుగుదేశం పార్టీ కూటమి ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందనఉదయం నుంచి విశ్రాంతి లేకుండా కొనసాగిన ప్రచారంకార్యకర్తలలో నూతన ఉత్సాహం నింపిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటినీ కొల్లగట్టిన శ్రీకాంత్ రెడ్డిమాకొద్దుబాబోయ్అంటున్న లక్కిరెడ్డిపల్లి ప్రజలు,పోలింగ్ దగ్గర పడేకొద్దీ సైకిల్ కి ఓటు వేయడానికి కార్యకర్తలు అభిమానులు ప్రజల్లో పెరుగుతున్న మరింత ఉత్సాహంఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లి గ్రామంలో, కొత్తపల్లి,దప్పేపల్లి కస్పా హరిజనవాడలో,డి రామాపురంలో,వేముల పల్లె, దీన్ని పాడు గ్రామంలో నరసింహారాజు, వడ్డేపల్లె, హరిజనవాడ, పర్వత రెడ్డి గారి పల్లె, దిన్నిపాడు కస్పా, దీన్నిమీదపల్లె,కృష్ణాపురం, బెస్తపల్లె లో పర్యటించి సూపర్ సిక్స్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ప్రతి ఇంటికి మంచినీటి అందించడమే కాకుండా, వెలిగేళ్ల ద్వారా సాగునీటిని కూడా అందిస్తామని ప్రజలకు వివరిస్తూ ప్రతీ ఒక్కరినీ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని, కమలం గుర్తుపై ఓటు



వేసి రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామల ప్రజలను అభ్యర్థిస్తున్న టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్య,ప్రతి గ్రామానికి సాగునీరు రావాలి అంటే టీడీపీ,జనసేన,బిజెపి కూటమి అధికారంలోకి రావాల్సిందే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతు కూటమి నాయకులకే..

## ..బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి

(అనకాపల్లి.మే09,తరణం ప్రతినిధి)స్థానిక 80,వ వార్డు 232 బూత్ లో ఉన్న మొండెగూడెం,విల్లూరి జోగినాయుడు వీధి, చినబాయిగూడెం ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి జనసేన పార్టీ కన్వీనర్ సూరిశెట్టి శివ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి బలపరిచిన అభ్యర్థులు కొణతాల రామకృష్ణ సీఎం రమేష్ ల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాలెట్ కరపత్రాలు ఇంటింటా పంచుతూ మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ సీరియల్ నెంబర్ 3 లో కమలం గుర్తుపై రెండవ ప్రాధాన్యత ఓటు కూటమి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ సీరియల్ నెంబర్ 7 లో గాజు గ్లాసు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రను ఇరువురును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయా ప్రాంత ప్రజలను మురళి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్రి మల్లేశ్వరరావు,పిళ్ళా కొండయ్య నాయుడు ఆళ్ల లక్ష్మీ బాబు కర్రి కళ్యాణ్ బుద్ధ మహాలక్ష్మి నాయుడు పెంటకోట గణేష్ కర్రి నూకరాజు పిళ్ళా ఉమామహేశ్వరరావు కర్రి అచ్చియ్య నాయుడు కర్రి శివ కర్రి సేమియా రాము కర్రి జగ్గారావు రాపేటి రాము పిళ్ళా భాస్కరరావు బుద్ధ సంతోష్ బుద్ధ



శ్రీనివాసరావు బుద్ధ జగన్నాధరావు కర్రి గంగాధరరావు,ఆళ్ల గొల్లబాబు డిసి పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

## టిడిపి వైసిపి కూటములకు ఓట్లు వేసి
## రాజ్యాంగం రద్దుకు అవకాశం ఇవ్వద్దు
## ఓటర్లకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
## గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు

రాజంపేట.మే.9 (తరుణం ప్రతినిధి)దేశాన్ని రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించాలంటే ఇండియా కూటమి బలపరిచిన శాసనసభకు సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ కంకి కొడవలి గుర్తుపైన, పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ బషీర్ హస్తం గుర్తుపైన ఓట్లు వేసి వేయించి గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి షేక్ బషీద్ తో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య రాజంపేట నియోజకవర్గం లోని రాజంపేట, నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశంలో పరిపాలిస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని పక్కన పెట్టేసి మత విద్వేషాలను దేశవ్యాప్తంగా రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచారన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఈ దేశ ప్రజలు కట్టినటువంటి పన్నులతో ఏర్పాటు చేసిన రైల్వేలు, రోడ్లు, విమా నాశ్రయాలు, ఓడరేవులు, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి బ్యాంకులు, పెద్ద పెద్ద పరిశ్రమలు అన్నింటిని కార్పొరేట్లు అయినా అదా నీ అంబానీలకు చౌకగా అమ్మేశారని, చివరకు అన్నం పెట్టే రైతన్నలు సైతం దాని అంబానీ కనుసన్నులలో నడిచే విధంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చారని దుయ్యపట్టారు. ఈ దేశంలోని ప్రజలను ఏదో ఉద్ధ రిస్తున్నానట్టు నరేంద్ర మోడీ, బిజెపి నాయకులు మొత్తం పైకి మాట్లాడుతున్నారని, కానీ దేశ ప్రజలకు ఎటువంటి సేవ చేయకుండా కార్పొరేటర్ల గుమస్తాగా బిజెపి వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా చేతులు కలిపిన వైసీపీ, టిడిపి పార్టీలు దేశం నాశనం కావడానికి బిజెపితో పొత్తుల పెట్టుకున్నారని, రాష్ట్రం విడిపోయిన నుండి ఈ రాష్ట్రానికి చెందిన




హక్కులను ఏ ఒక్కటి ఇవ్వకపోయినా కనీసం మాట్లాడే పరిస్థితి ఈ పార్టీలకు లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ రావడం ద్వారా ఈ రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వస్తాయని తద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరిగి కత్తర్, దుబాయ్ ,కువైట్ లాంటి పరాయి దేశాలకు వలసలు పోకుండా నివారించవచ్చని అన్నారు. కావున ఓటరు మహాశయులు విజ్ఞతతో ఆలోచన చేసి ఈ దేశాన్ని కాపాడుకోవాలన్నా రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్నా ప్రజాస్వామ్య విలువలు బ్రతికి ఉండాలన్న, భారత రాజ్యాంగం దేశంలో ఉండాలన్న, లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు విజ్ఞానవంతులు మేధావులు ఆలోచన చేసి ఇండియా కూటమి బలపరిచినటువంటి శాసనసభ స్థానానికి కంకి కొడవలి గుర్తుపైన పార్లమెంటు స్థానానికి హస్తము గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ప్రశ్నించే గొంతుకులను చట్టసభలకు పంపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి పి. మహేష్ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం శివరామకృష్ణ దేవర, జ్యోతి ,చిన్నయ్య, సిపిఐ నాయకులు కేశం ప్రసాద్, నాగమ్మ ఓబులేసు తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 16 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లి మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 16 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు విజయవంతం గా పూర్తి చేసినట్లు అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. గురువారం క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసిన వారికి వైద్యులు విజన్ టెస్ట్ లు నిర్వహించిన అనంతరం వారి వారి ఇండ్లకు పంపడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పట్టణ గ్రామీణ పేదలు అందత్వం మరియు కంటి చూపు తగ్గడం లేదా కంటిలో శుక్లం రావడం తదితర సమస్య లతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి మదనపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా క్యాటరాక్ట్ సర్జరీలు చేస్తూ అందత్వాన్ని దూరం చేయడం జరుగుతొందని చెప్పారు. లయన్ డాక్టర్ నివేదిత ఆధ్వర్యంలో విజయవంతం గా సర్జరీ లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉప్పటికె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందలాది మంది దృష్టిలోపాలను సరిదిద్దిన చరిత్రను సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



10.05_Thur-Tharanam 1-8.qxd 5/9/2024 8:05 PM Page 3



# వైద్య, ఆరోగ్య సేవలందించే కేంద్రాలు హెచ్.ఎఫ్.ఆర్ ,హెచ్.పి.ఆర్ చేసుకోవాలి

### . జిల్లా వైద్య ఆరోగ్య శాఖ.

రాయచోటి మే09 తరణం ప్రతినిధి వైద్య, ఆరోగ్య సేవలందించే ప్రయివేటు ఆస్పత్రులు, ల్యాబ్,దయాగ్నొస్టిక్ కేంద్రాలు హెచ్.ఎఫ్.ఆర్( ఆరోగ్య సౌకర్యాలు కల్పించే కేంద్రాల రిజిస్ట్రేషన్)హెచ్.పి.ఆర్ (ఆరోగ్య సంరక్షకుల వృత్తిదారుల రిజిస్ట్రేషన్)చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆద్వర్యంలో గురువారం మదనపల్లె పట్టణం లోని ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యం వారికి గుప్తా హాస్పిటల్ లో హెచ్.ఎఫ్.ఆర్ మరియు హెచ్.పి.ఆర్ లపై అవగాహన సమావేశం మదనపల్లె డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీ ,ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ ,జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ రియాజ్బేగ్ ,డి.ఎన్.ఎమ్.ఓ.డాక్టర్ విషువర్ధన్ రెడ్డి, పీలేరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మరియు డిప్యూటీ డెమో దేవశిరోమని లతో కలసి నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య అధీకృత సంస్థ(ఎన్. హెచ్.ఏ)మన దేశంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏ.బి.డి.ఎమ్)2021 ను ప్రారంభించారు.పౌరులకు కాగిత రహిత ఆరోగ్య సమాచారం అందించడమే లక్ష్యం. రోగి తన ఆరోగ్య స్టేటస్ ను ఎవరికైనా పంపించి టెలి మెడిసిన్ ద్వారా కూడా సేవలు పొందవచ్చు.మనదేశంలో ఆరోగ్య, వైద్య సేవలు అందించు ప్రతీ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు, క్లినిక్ లు,నర్సింగ్ హోమ్స్, ల్యాబ్స్, స్కాన్




సెంటర్స్,దయాగ్నొస్టిక్ కేంద్రాలన్నియు హెల్త్ ఫెసిలిటీ రిజిష్ట్రీ చేసుకోవాలి. మరియు వైద్య, ఆరోగ్య సేవలు అందించు ఆరోగ్య సంరక్షకులు కూడా హెచ్.పి.ఆర్ చేసుకోవాలి.

# మండల తెదేపా ఇన్చార్జ్ సమక్షంలో తెదేపాలో చేరిక పోలు బ్రదర్స్



బ్రహ్మంగారి మఠం, మే 09(తరణం విలేఖరి) : మండల తెదేపా ఇన్చార్జ్ పుట్టా ఆనంద్ సమక్షంలో గంగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పోలు లక్ష్మిరెడ్డి, పోలు శివరామిరెడ్డి, పోలు రామసుబ్బారెడ్డి, పోలు నారాయణరెడ్డి తెదేపా లో చేరారు. అనంతరం పుట్టా ఆనంద్ గంగిరెడ్డి పల్లె, వికలాంగుల కాలనీ, కక్కయ్య నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింట ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి మా అన్న పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నాయకులు ముదుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, మల్లెపల్లె సర్పంచ్ చిలమల నారాయణ, నరసింహులు గౌడ్, బోలా శ్రీను, అరవ రఘు, గంగరాజు, నాగిపోగు గంగయ్య, సోమిరెడ్డి పల్లె చలపతి తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కడప నగర పర్యటన

### భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకుదిశా నిర్దేశం
### జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్




కడప,మే 9 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు.కడప నగరంలో ముఖ్యమంత్రి నిర్వహించనున్న సభా స్థలి ని గురువారం జిల్లా



ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పరిశీలించారు.హెలిప్యాడ్, సెవెన్ రోడ్స్ కూడలి, టవర్ క్లాక్ ప్రాంతాలను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు.కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూపేష్ రెడ్డిని కలిసిన బొడిచర్ల బ్రదర్స్



సిద్ధవటం మే 09(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కలికిరిలో జరిగిన ప్రధాన మంత్రి బహిరంగ సభలో కడప తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిని కొత్త మాధవరం గ్రామానికి చెందిన పొడిచెర్ల శ్రీనివాసులు ఆయన సోదరులు వెంకటేశ్వర్లు, మల్లికార్జునలు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేస్తానని భూపేష్ రెడ్డి తో చెప్పానన్నారు అలాగే కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తుందన్నారు కడపలో ఎంపీ భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు,రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంలు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

# ఊటుకూరు గ్రామ పంచాయతీలలో కూటమి అభ్యర్థి సుగవాసి ప్రచారం



రాజంపేట.మే.9 (తరణం ప్రతినిధి)రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట నియోజకవర్గం, రాజంపేట మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ పంచాయతీ లో గురువారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర సమన్వయకర్త పోలి సుబ్బారెడ్డి జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, కొండూరు శరత్ కుమార్ రాజు, నాగ సుధాకర్ రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంభావు వెంకటరమణ, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, పత్తిపాటి కుసుమకుమారి, ఇడి మడకల కుమార్ లతో పాటు టీడీపీ జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊటుకూరు పంచాయతీలో ప్రజల నుంచి



విశేష స్పందన లభించింది. ప్రచారం చేపట్టిందుకు వెళ్లిన అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కు మహిళలు హారతులు ఇస్తూ పురవీధుల్లోకి ప్రజలు స్వాగతం పలికారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టగానే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంగల్ రాయుడు, పెంచలరాజు, సతీష్ రాజు, రవి, సుబ్బరాయుడు, వాసు రాజు, సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, బాల, సుధా, హరి, వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు గన్నేసుబ్బ నరసయ్య లతోపాటు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహం గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తా

### అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ



సిద్దవటం మే 09 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జరగనున్న ఎన్నికలలో సింహం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాజంపేట నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాజంపేట అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలో ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఆమెకు ప్రజలు పులమాల వేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె పార్టీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ తమ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ తనను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసమే తను రాజకీయాల్లోకి వచ్చాను అన్నారు.తాను గెలిస్తే రాజంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టిడిపిలో చేరిన పెన్నానగర్ వాసులు

ఒంటిమిట్ట మే 9 తరణం విలేఖరి తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్రంలోని ప్రతి గ్రామము అభివృద్ధి చెందుతుందని ఒంటిమిట్ట మండలం టిడిపి ఇన్చార్జి సుగవాసి శ్రీనివాసులు అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని మలగాటు పల్లి, పెన్నా నగర్, విద్యానగర్ లో మలకాటిపల్లి శివారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సుగవాసి శ్రీనివాసులకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు శాలువ కప్పి, పుష్పమాలవేసి, పుష్ప గుచ్ఛము అందజేసి ఘనంగా సత్కరించారు. పెన్నా నగర్ గ్రామానికి చెందిన 60 కుటుంబాలు శివారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. గ్రామంలో మహిళలు కర్పూర హారతులతో వారికి స్వాగతం పలికారు. వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరింప సాగారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. వారు మాట్లాడుతూ మారుమూల ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో టిడిపి అధికారంలో

ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాస బాలసుబ్రమణ్యం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా బాలసుబ్రమణ్యం దృష్టికి



తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి ఒక్కరూ భావితరాలను, తమ బిడ్డల భవిష్యత్తులను దృష్టిలో ఉంచుకొని, తమకు మేలు చేయబోయే అభ్యర్థులను ఎన్నుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్ట ఆహారం తీసుకోవాలి..

## గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శ్రావణి



నెల్లూరు మే 9(తరణం బ్యూరో )గర్భవతులు, బాలింతలు ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ శ్రావణి సూచించారు. సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులు, బాలింతలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు అందజేసి సూచనలిచ్చారు.ఈ వైద్య పరీక్షలు నిర్వహించిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది పుష్పమ్మ,పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రమేష్ కు దివ్యాంగులు సమస్యలు

## ..గెంజి శ్రీనివాసు (నెట్ శ్రీను)



(చోడవరం.మే09,తరణం ప్రతినిధి)అనకాపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ని గురువారం చోడవరం నియోజవర్గం విహెచ్పిఎస్ కన్వీనర్ గెంజి శ్రీనివాసు (నెట్ శ్రీను) మర్యాదపూర్వకంగా కలిసి చోడవరం నియోజకవర్గంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని సమస్యలు పరిష్కారంచాలని తెలియజేయడం జరిగినది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, వారి యొక్క తనయుడు రీత్విక్ కూడా మా తాలూకు అడిగి తెలుసుకోవడం జరిగిందని వీరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని గెంజి శ్రీనివాసు (నెట్ శ్రీను) ఒక ప్రకటనలో తెలిపారు.

# టిడిపిని వీడి వైసీపీ పార్టీలోకి 100 కుటుంబాలు చేరిక.

## సాయినాథ్ శర్మ వర్గీయులు చేరిక



కమలాపురం మే 9(తరణం విలేఖరి)కమలాపురం మండలం లోని సాయినాథ్ శర్మ వర్గీయులు జంగం పల్లె గ్రామానికి చెందిన కల్లూరు జనార్దన్ రెడ్డి వారి అనుచరులు టిడిపిని వీడి వైసిపి పార్టీలోకి 50 కుటుంబాలు. అలాగేఅప్పారావు పల్లె గ్రామానికి చెందిన పొలతల రవి అనుచరులు టిడిపిని వీడి వైసిపి పార్టీలోకి 50 కుటుంబాలు. చేరినాయి.కమలాపురంనియోజకవర్గ వైసిపి నాయకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ పార్టీ విజయం కోసం పనిచేయాలని పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు

# వైసీపీ అరాచక పాలనను సాగనంపుదాం

## కూటమితో నే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడపమే 09(తరణంవిలేకరి)వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే అభివృద్ధి అంటే మిటో చేసి చూపిస్తామని ఎన్నికల ప్రచారంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి ఆర్. మాధవిరెడ్డిలు పేర్కొన్నారు. కడప నగరంలో 26,27,28 డివిజన్ మాసాపేట కార్నర్, 34,35 పెద్ద దుర్గా సర్కెల్, 32, 33 శివలింగం బీడీ ఫ్యాక్టరీ దగ్గర కార్నర్ సమావేశంలో వారు మాట్లాడారు. వైసీపీ ఆరాచక పాలనతో ప్రజలు విసిగితే పోయారని అన్నారు. కడప నగరంలో పలుచోట్ల ఎన్నికల ప్రచారం అనంతరం రోడ్డు షో నిర్వహించారు. రాష్ట్రంలో ఐదేళ్ల పరిపాలనలో అంతా ప్రజా వ్యతిరేకంగా సాగిందన్నారు. ప్రధానంగా విద్యారంగం సర్వనాశనం అయిందని ఏపీలో రాజ్యాంగం ఆటకెక్కిజగన్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక ప్రైవేటు విద్యారంగం అయితే తీవ్ర సంక్షేమంలో కూలిపోయిందని కరస్పాండెంట్లు ఉ పాధ్యాయులు పూర్తిగా ఆత్మరక్షణ పడిపోవడం బాధాకరమన్నారు. పెన్షన్ రాలేదని వద్దులే నిరసన చేస్తే అతని పై కేసు పెట్టి లోపల వేయించిన చరిత్ర వైసీపీ పాలనలో జరిగిందన్నారు ప్రభుత్వం అందించే విద్యార్థులు విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీఎంబర్స్ మెంట్ కాలేజీ ప్రిన్సిపల్ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయకుండా తల్లులు ఖాతాలో జమ చేయడం వల్ల వారు ఇతరత్రా వాటికి వాడుకుని సకాలంలో యాజమాన్యానికి చెల్లించలేకపోతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు విద్యారంగానికి పెద్దపేట వేశారని అన్నారు. జగన్ అసమర్థ పాలనను దింపేందుకు ప్రైవేటు పాఠశాల, కళాశాలల యజమానులు సిద్ధము ఉండాలనిపిలుపునిచ్చారు.టిడిపిఅధికారంలోకివచ్చిన వెంటనే ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని, ఉచిత సిలిండర్లు ఇస్తామన్నారు నగరంలోని అన్ని రోడ్లు బాగు చేయించి కొత్త రోడ్లు కూడా నిర్మిస్తామన్నారు. పట్టభద్రుల నిరుద్యోగంలో 24 శాతంతో దేశంలోని ఏపీ



మొదటి స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి వారికి ద్రోహం చేశారని వారు తెలిపారు. పండుగకు ఇచ్చే కానుకలు, అన్న క్యాంటీన్, చంద్రన్న బీమాను తొలగించడం అన్యా యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆరీవుల్లా, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్ శంకర్ మౌనిక, రహంతుల్లా, జయకుమార్, బండి ప్రభాకర్, మన్సూర్, జావేద్,కడప నగరంలో 26, 27, 28 డిని జన్లలో పర్యటన సందర్భంగా మాధవి రెడ్డికి కజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలుపెద్దదర్గా సమీపంలో ప్రజలనుదేశించి మాట్లాడుతున్న కడపసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మాధవి రెడ్డి

# ఉమ్మడి పార్టీ ల అభ్యర్థులు గెలువు కోసం ఇంటింటా ప్రచారం.

## ఈవీఎం లో ఓటు వేయడం పై అవగాహన.

## టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్.

మదనపల్లి మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )తంబళ్ళ పల్లె నియోజక వర్గం పెద్దమండ్యం మండలం, శివపురం, గొల్లపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు అందజేసి, ఈవీఎం ల్లో ఓటు వేయడం పైన అవగాహన కల్పించడడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా పరిధిలో కూటమిలోని టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను బలపరిచి, గెలిపించాలని కోరారు. తంబల్లపల్లె నియోజక వర్గంలో అభివృద్ధి సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలంటే టీడీపీ కి ఓటు వేయాలని పేర్కొన్నారు. తంబళ్ళ పల్లె నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి ని, రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, రామంజులు, సుబ్బరామ్ రెడ్డి, దివాకర, రామ్మోహన్, పుల్లయ్య, మహబూబ్



బాష, విశ్వనాథ, సయ్యద్ బాషా, బీసీ సెల్ మీడియా అంజి , అబ్దుల్ వహీద్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులు గెలిపుతో..దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం

## ..కొణతాల వెంకటరావు

(అనకాపల్లి.మే09,తరణం ప్రతినిధి)అనకాపల్లి టౌన్ లో దీర్ఘకాలిక సమస్యలుగా ఉన్న అనకాపల్లి జిల్లా కోర్టు,సబ్ రిజిస్టర్ ఆఫీస్, పట్టణ నడి బొడ్డున ఉన్న కంపోస్ట్ యార్డ్ తరలింపు,ఆర్ అండ్ బి బంగ్లా నిర్మాణం, లక్ష్మీదేవి పేట ఫ్లై అవర్ బ్రిడ్జి, చెర్లోపల్లి ఖండవలో వుడా సేకరించిన రైతులు భూములు పరిష్కార మార్గం, నియోజకవర్గంలో ఉన్న గ్రోయిన్ మరమ్మత్తులు పంట కాలువల పరిస్థితి,చిన్న నాలుగు రోడ్ల నుండి గూడ్స్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు జరగాలంటే,ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.వైసిపి అసమర్థత పాలన వలన కోడుగుడ్డు మంత్రి అమర్నాథ్ స్థానిక శాసనసభ్యుడిగా ఉన్న ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేని పార్టీ తరపున ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా అనకాపల్లిలో పోటీ చేయడం చూస్తుంటే జగన్ రెడ్డి మాటలు ప్రజలు ఇంకా వింటారనే అనుమానంతో అమెరికా నుండి వచ్చి మరోసారి పట్టణ ప్రజలు నియోజకవర్గ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని,ఈ దుహంకారికి బుద్ధి చెప్పాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ పోటీ చేస్తున్నారని వారి గుర్తు గ్లాస్ అని, బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తు పై పోటీ చేస్తున్నారని, వీరిద్దరిని గెలిపించుకుంటే అనకాపల్లి అభివృద్ధితో పాటు, పారిశ్రామిక అభివృద్ధి కూడా జరుగుతున్నదని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు అవకాశం ఉంటుందని,సూపర్ సిక్స్ పథకాల వల్ల పార్లమెంటు పరిధిలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని,జగన్ రెడ్డికి ఓటు వేయకపోతే పథకాలు ఆగిపోతాయని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పడం దెయ్యాల వేదాల వల్లించిన రీతిలో ఉందని,ఉప ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా జిల్లా తిరగలేదని, జిల్లాలో సమస్యలు పరిష్కారానికి దృష్టి పెట్టలేదని, ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి అనారోగ్యంతో రోగులు వచ్చినప్పటికీ సరియైన సౌకర్యాలు లేక



ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న కథనాలు వచ్చినప్పటికీ ఉపముఖ్యమంత్రి బూడి ఒక్కరోజు కూడా రాలేదని, కరోనా సమయంలో 16 మంది రోగులు చనిపోయారని,వారి కుటుంబాల్ని కూడా పరామర్శించలేదని,వీరికి ఓట్లు అడిగే హక్కు ఎక్కడదని వెంకటరావు ప్రశ్నించారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పోటీ చేస్తున్న అందరు అభ్యర్థులని గెలిపించుకోవడానికి తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ మూడు రోజులు కష్టపడి పని చేస్తే అధికారంలోకి వస్తామని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు.విలేకరుల సమావేశంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.

## శాసన సభ ఎన్నికల్లో హస్తం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని వార్డు ల్లో బైక్ ర్యాలీ.

## ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి.

మదనపల్లి మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పేదల సమగ్ర అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మదనపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని వివిధ వార్డు ల్లో ఈ నెల 13 వ తేదిన జరిగే శాసన సభ ఎన్నికల్లో హస్తం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు తనకు అండగా నిలిచి ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గంలోని వెనుక బడిన ప్రాంతాలు, వార్డు లు, గ్రామాలు అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నని ప్రకటించారు. అలాగె మల్లెల సొంత మేనిఫెస్టో కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఇందులో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ప్రతి ఏడాది యువ వికాసం పేరుతో జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలంలోనూ ఉచిత కళ్యాణ మండపాల నిర్మాణం, పేదింటి పెళ్లిళ్లకు మల్లెల ఫౌండేషన్ ద్వారా మల్లెల కళ్యాణ కానుకను అందిస్తామని చెప్పారు. మల్లెల ఆరోగ్య భరోసా కార్యక్రమాన్ని మండలంలో నెలకు ఒకసారి ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపు, ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు,అంబులెన్స్ సర్వీస్ లను కల్పిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా మహిళా చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు మహిళా భరోసా



పేరుతో అందిస్తా మన్నారు. ప్రతి మండలంలోను స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాగునీటికి,సాగునీటికి ఇబ్బంది లేకుండా తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే ప్రత్యేకంగా రిగ్గులు ఏర్పాటు చేసి ఉచితంగా బోర్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. కావున విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను బలపరిచి హస్తం గుర్తు కి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో సిపియం నాయకులు శ్రీనివాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకురాలు.

## .గూడెం యాదమ్మ

పఠాన్ చేరు, మే 09 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఇంటింటి ప్రచారం చేపట్టారు ఇప్పటికైనా బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలోని మహిళా ప్రజా ప్రతినిధుల బృందం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత పది సంవత్సరాల కాలంలో బొల్లారం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో నిర్లక్ష్యం ఎందుకు చేస్తోందని ప్రశ్నించారు. పార్లమెంటులో తెలంగాణ వాదం గట్టిగా వినిపించాలంటే వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వెంకటరామిరెడ్డి సతీమణి ప్రణీత రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, పఠాన్ చేరు జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్



సింధు ఆదర్శ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేరికలు

శేరిలింగంపల్లి, మే 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి చేతుల మీదుగా కొండాపూర్ డివిజన్ సిద్ధిక్ నగర్ లో ఏర్పాటు చేసిన సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి భారీ ఎత్తున నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చారీ, సాగర్ చౌదరి, హినాయత్, రాము, కుమార్, విజయ్, అమీర్, అంజన్న, అడ్వకేట్ కృష్ణవేణి, పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సాదర స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో, ప్రజలతో అంజయ్య నగర్ మెయిన్ నుండి సిద్దిక్ నగర్ మసీదు కూడలి వరకు భారీ జన సందోహంతో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయంమని, మన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి లక్ష మెజారిటీతో గెలిచి, ప్రజా సేవలో ముందుకు దూసుకొని వెళ్తాడని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇస్తామని, అంతే కాకుండా కొండాపూర్ డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే దిశగా, లక్ష్యంతో పని చేస్తున్నామని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. కొండాపూర్ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులు, కొత్తగా చేరిన నాయకులతో కలసి, కష్టపడి పని చేసి, మన ప్రియతమ నేత, నాయకుడు గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించి, కొండాపూర్ డివిజన్ లో కృతజ్ఞత సభ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ జాయినింగ్ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీ.కృష్ణ, పిసీసీ స్పోక్ పర్సన్ వేణు గోపాల్ రెడ్డి, సాజీద్ భాయ్, అఖిల్ పటేల్, ఆదిల్ పటేల్, కాలే బసవరాజు, నందు, లక్ష్మి బాయ్, ఫరూక్ ఖాన్, యన్ రూప రెడ్డి, రక్తపు జంగం గౌడ్, హిమమ్, విక్రమ్, వెంకట్ రెడ్డి, హనుమంతు, గోపాల్ గౌడ్, రవి యాదవ్, వినోద్, గణేష్, యాదయ్య గౌడ్, అనిల్, శ్రీను, చిన్న యాదవ్, గాలి రెడ్డి, సంగీత్, సాయి, ఎస్ రాము, జనార్ధన్, సాగర్ చౌదరి, సదర్ సాయి కుమార్, విజయ్ కుమార్, అడ్వకేట్ కృష్ణవేణి, డా.మల్లేష్ యాదవ్, జిందాబ్, చింటూ, శివ, చారీ, అమీర్, కేశం కుమార్, లక్ష్మి నారాయణ, గౌళ్ళెం యాదగిరి, గిరి గౌడ్, అబేద్ అలీ, వెంకటేష్, లక్ష్మణ్ ముదిరాజ్, స్వామి సాగర్, మొహ్మద్ ఖాసీం, పి.రామకృష్ణ, పూజ, సయ్యద్ ఉస్మాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలోకి చేరికలు

శేరిలింగంపల్లి మే 09 (తరణం ప్రతి ఇది):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మండి వలసలు జోరుగా సాగుతున్నాయి. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన ఆరవ డివిజన్ కార్పొరేటర్ మమత ప్రవీణ్ తన అనుచరులతో కలిసి బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బంజారా హిల్స్ లోని ఆయన నివాసంలో కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు చేవెళ్ల నియోజకవర్గం పాల్గుట్ట గ్రామానికి చెందిన సుమారు వంద మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు భారత రాష్ట్ర సమితికి కాలం చెల్లిందని అన్నారు. దేశం మొత్తం మోదీ హవా నడుస్తోందని చెప్పారు. మన రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఆశాభవం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మీర్ పెట్ట్ మున్సిపల్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బడంగ్ పేట మున్సిపల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు నీలా రవి. నాయక్, శ్రవణ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి: 9963980259, 9959154371

# మూడవ సారి పక్క మోడీ పీఎం హిందుస్థాన్ కాయం

## రోడ్ షో లో ఏమ్మెల్యే రాజా సింగ్

ఖానాపూర్ 9(తరణం బ్యూరో ) మూడవసారి పక్క మోడీని పీఎం చేస్తే హిందుస్థాన్ గా భారతదేశం అవుతుందని హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు ఆయన బుధవారం రాత్రి నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో రోడ్ షో తో పాటు కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడం నగేష్ ను కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు రాజాసింగ్ రాకతో ఖానాపూర్ పట్టణం కాషాయ వనంగా మారింది స్థానిక జంగల్ హనుమాన్ ఆలయం నుండి బస్టాండ్ వరకు జరిగిన రోడ్ షోలో వేలాదిగా ప్రజలు పాల్గొని ముఖ్యంగా మహిళలు నీరాజనాలు పలికారు ఈ రోడ్ షోలో ఆదిలాబాద్ అభ్యర్థి గేడ%శీ% నగేష్ అదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ జిల్లా పార్టీ అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డినియోజకవర్గం సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న మహేందర్ ఆకుల శ్రీనివాస్టేకు ప్రకాష్ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ పరదేశ పాకిస్తాన్ పాట పాడే నాయకులను చిత్తుగా ఓడించి కమలం కు ఓటేసి మోడీని ప్రధాని చేయాల్సిన బాధ్యత ఓటు హక్కు గల ప్రతి భారత దేశ పౌరునికి ఉ ండాలని అన్నారు 15 నిమిషాలు టైం ఇస్తే విధ్వంసం సృష్టిస్తామన్నా ఓవైసి సోదరులకు బుద్ధి రావాలంటే మే 13న జరిగే ఓటింగ్ లో ఒక్కనిమిషం కమలం పై బటన్ నొక్కితే దేశం తీరే మారిపోతుందని ప్రధాని మోడీ మార్కుతో హైందవ్యం నిలబడుతుందని అన్నారు మాజీ సీఎం ఫారుక్ అబ్దుల్లా అహంకార మాటలు మానుకోకపోతే మూల్యం చెల్లించక తప్పదని రాజాసింగ్ హెచ్చరించారు ఒక రాముని ఒక కృష్ణుడిని నిలిపిన మోడీకి మద్దతుగా మూడోసారి ప్రధాని చేసే బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని గుర్తెరు గాలని కోరారు ఒక అహంకారం ముఖ్యమంత్రి కెసిఆర్ పోతే పచ్చి అబద్దాలకోరు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారా





గెలిచారని కాంగ్రెస్ టిఆర్ఎస్ ఒక్కటేనని రాజాసింగ్ అన్నారు అత్యంత ఉత్కంఠ గా జై శ్రీ రామ్ వందేమాతరం నినాదాలతో సాగిన రాజాసింగ్ రోడ్ షో కార్నర్ సమావేశానికి పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు కార్యక్రమం ముగిసే వరకుఖానాపూర్ సీఐ సైదారావు పర్యవేక్షణలో ప్రశాంతంగా కార్యక్రమం ముగిసిపోవడంతో పోలీస్ శాఖ ఊపిరి పీల్చుకుంది రాజాసింగ్ రోడ్ షో తో ఖానాపూర్ నియోజకవర్గ, కమలం శ్రేణుల్లో జోష్ నింపింది

# పోలింగ్ రోజు ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘవాన్



నిర్మల్ మే9(తరణం బ్యూరో )ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలు జరగబోవు ఈ నెల 13 న (సోమవారం) ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పని చేసే ఉద్యోగులకు, సిబ్బంది కి వేతనంతో కూడిన సెలవును మంజూరూ చేస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం వారి ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాలని, సెలవు దినాన్ని సద్విని. యోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖానాపూర్ రోడ్ షోలో పాల్గొన్న ఏం ఎల్ ఎ రాజా సింగ్ సహా బీజేపీ నాయకుల పై కేసు



ఖానాపూర్ మే 9(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణం లో బుధవారం బిజెపి పార్టీ నిర్వహించిన రోడ్డుషో కార్నర్ సమావేశం లో పాల్గొన్న హైదరాబాద్ గోషామహల్ ఏంమ్మెల్యే రాజా సింగ్ తో సహా పలువురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ లింబాద్రి తెలిపారు ఎన్నికల నియమాలను విరుదంగా అనుమతి సాయంత్రం 4గంటల నుండీ సాయంత్రం 6గంటలవరకు ఉండగా రాత్రి 7గంటల 22నిమిషాల వరకు రోడ్ జరిగింది అని అన్నారు వీడియో సర్వలెన్స్ పోలీస్ టీం ఫిర్యాదు మేరకు ఈ కేసులో రాజాసింగ్ ఏం ఎల్ ఎ ఆదిలాబాద్ ఎమ్ ఎల్ ఎ పాయల్ శంకర్,ఏంపి అభ్యర్థి గేడం నగేష్ అంకం మహేందర్ నియోజకవర్గం కన్వీనర్ లు ఉన్నారని లింబాద్రి తెలిపారు

# 87 మొబైల్ సెల్ ఫోన్ల అప్పగింత ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల




నిర్మల్ మే 9(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న దొంగతనాలకు గురైన 87మొబైల్ సెల్ ఫోన్ లను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల గురువారం జిల్లా కార్యాలయంలో అందజేశారు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న చోరీకి గురి అయిన బాధితులు ఆయా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే సిఇ ఐఆర్ ద్వారా గుర్తించవచ్చునని ఎస్పీ జానకి అన్నారు ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 697 మొబైల్ లను బాధితులకు అందజేశామన్నారు మొబైల్ షాప్ లలో ఇతర వ్యక్తుల వద్ద సెకండ్ హ్యాండ్ సెల్ ఫోన్లు పాత ఫోన్లు కొనుగోలు చేయరాదని ఎస్పీ జానకి అన్నారు ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ గూటికి చేరిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ.కృష్ణపార్టీలోకి ఆహ్వానించిన.. వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఓ.కృష్ణ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

10.05_Thur-Tharanam 1-8.qxd 5/9/2024 8:05 PM Page 6



# కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలి

### మంత్రి సీతక్క



నిర్మల్ 9(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ చేతు గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క అన్నారు నిర్మల్ జిల్లా లోకేశ్వర మండల కేంద్రంలోని ఫంక్షన్ హల్ లొ జరిగిన ఎన్నికల సభలో తెలంగాణ మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క, మాజీ మంత్రి వర్యులు అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారీ, మాజీ ఎమ్మెల్యే లు విట్టల్ రెడ్డి, నారాయణ రావు పటేల్,మాజీ విజయ డైరీ ఫామ్ లోక భూమా రెడ్డి, అభ్యర్థి ఆత్రం సుగుణ, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అమర వేణి నర్సాగౌడ్, అనుముల భాస్కర్, ముడుసు సత్యనారాయణ లతో పాటు పలువురు జిల్లా నాయకులు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.పై నాయకులు మాట్లాడుతూ పోరాట పటిమ గల ఆత్రం సుగుణ కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలనీ పిలుపునిచ్చారు.అనంతరం బి ఆర్ ఎస్ , బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోనికి పలువురు మంత్రి సమక్షంలో చేరారు

# బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించండి

### మాజీ కార్పొరేటర్..కొమ్మిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, మే 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి గ్రామం, గోపనపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరిశెట్టి సాయిబాబా, బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు నకు ఇంటింటి ప్రచారాన్ని పాదయాత్రగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ఎవరూ అధర్యపడవద్దని మీ సమస్యలు, మీ కష్టాలు, మీ బాధలు అన్నీ తీరేలా కొండంత ధైర్యాన్ని ఇచ్చే నేత కాసాని జ్ఞానేశ్వర్ అనీ తెలిపారు. దీంతో ఇక్కడ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్య మైన ఓటును కారు గుర్తుపై వేసి మన అందరి బంధువు కాసాని జ్ఞానేశ్వర్ ను ఆశీర్వదించి గెలిపించాలి అనీ ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# జిన్నారం మండలంలో జోరుగా బిఆర్స్ పార్టీ నాయకుల ప్రచారం

### ఇంటింటికి ప్రచారం వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రచారం చేసిన..గూడెం యాదమ్మ



పఠాన్ చేరు, మే 09 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండలంలో జిన్నారం గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ తో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ బిఆర్ఏస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఏస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని తెలిపారు. సోలాక్ పల్లి గ్రామంలో జిల్లా పర్షత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ ఇంటింటికి ప్రచారం చేసి ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయి కారు గుర్తు పైన ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





శేరిలింగంపల్లి, మే 09(తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి రాజు నాయక్, దరుగుపల్లి అనిల్ ఆధ్వర్యంలో చేరిన డివిజన్ నాయకులు, కార్యకర్తలు. తాము ప్రజలకు, మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం. వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని, ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గం లోని అన్ని డివిజన్ లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్, బసవతారకం నగర్, కేశవ్ నగర్, గౌలిదొడ్డి నాయకులు మల్లేష్, వినోద్, రంగయ్య, తర్యా నాయక్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు, యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, వెంకటేష్ నాయక్,రమేశ్వరమ్మ, వెంకటేష్ ముదిరాజ్, వినోద్ నాయక్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా డ్యాన్స్ మాస్టర్..

### గోపి కృష్ణ



శేరిలింగంపల్లి, మే 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పేదలకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం, సంతృప్తి ఉ ంటుందని డ్యాన్స్ మాస్టర్ పట్టపు గోపి కృష్ణ అన్నారు. మీయాపూర్ లోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులుకు నృత్యాన్ని నేర్పి స్తున్నాడు ఖాళీ సమయంలో సామాజిక సేవ చేస్తున్నారు. మియాపూర్ పరిసర ప్రాంతాల చిన్నారులను చేరదీసి వారికి ఉచితంగా నృత్యాన్ని నేర్పిస్తూ, ఏ ఆధారం లేకుండా రోడ్డు పక్కన నివసిస్తున్న వారికి అండగా ఉ ంటూ, వారి ఆకలి తీరుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ.. సామాజికసేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని తెలిపారు. తనతల్లి చెప్పిన మాటలే నేడు సమాజసేవ వైపు నడిపించింద న్నారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరు అభాగ్యులకు అండగా ఉంటూ మేమున్నామని మనో ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. పేదల పిల్లలకు నృత్యాన్ని నేర్పిస్తూ డ్యాన్స్ మాస్టర్ గా రాణిస్తునే దుస్తులను సేకరించి పేదలకు పంపిణీ చేస్తూ పేదలను అక్కున చేర్చు కుంటున్నట్లు పట్టపు గోపి కృష్ణ చెప్పారు. దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే ఇలాగే తాను సేవా కార్యక్రమా లను కొసాగిస్తా అని అన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించండి

### మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, మే 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల రాయదుర్గం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి చంద్రకళ, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారాన్ని పాదయాత్రగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎవరూ అధైర్య పడవద్దన మీ సమస్యలు, మీ కష్టాలు, మీ బాధలు అన్నీ తీరేలా కొండంత ధైర్యాన్ని ఇచ్చే నేత కాసాని జ్ఞానేశ్వర్ అనీ తెలిపారు. దీంతో అక్కడ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మన అందరి బంధువు కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించి గెలిపించాలి అనీ ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లో డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం....

### ఈనెల 01 నుంచి జూన్ 01 వరకు దరఖాస్తుల స్వీకరణ....

### ....జిల్లా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ అధికారి శ్రీదేవి

అన్నమయ్య మే 9( తరుణం బ్యూరో)ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, (వెంకటగిరి తిరుపతి జిల్లా) లో డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా హ్యాండ్లూమ్స్ , టెక్స్టైల్స్ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఇండియన్ ఇన్నిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి తిరుపతి జిల్లా నందు 53 సీట్లకు, తమిళ నాడు లోని సేలం నందు 12 సీట్లకు కర్ణాటకలోని గడగ్ నందు 3 సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్ టెక్నాలజీలో డిప్లమా కోర్సుకు ప్రవేశం కొరకు ఈనెల 1వ తారీకు నుంచి జూన్ 1వ తారీకు వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విద్యార్హతలు: పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. వయస్సు: జూలై 1 నాటికి బీసీ లేదా జనరల్ కేటగిరి వారికి 15 నుండి 23 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వారికి 25 సంవత్సరాలు మించరాదు. లాటరల్ ఎంట్రీ: ఇంటర్మీడియట్ ఎంపీసీ ఇంటర్మీడియట్ టెక్స్టైల్స్ ఐటిఐ కోర్సుల నందు ఏదైనా ఒక దానిలో ఉత్తీర్ణులైన వారికి నేరుగా డి హెచ్ టి టి కోర్సులో రెండవ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. ఇతర వివరాలకు వెబ్ సైట్ ను చూడగలరు లేదా 08625-295003/ 9399936872/ 9866169908 /9010243054 నెంబర్లకు సంప్రదించగలరు.

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### క్లస్టర్ ఇన్చార్జి కాశీం వలి



కర్నూల్ మే 09 తరణం బ్యూరో నందవరం మండలం గ్రామంలోని మన ఊరు - మన బి వి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి గెలుపు కోసం నందవరం మండలం క్లస్టర్ ఇంచార్జి ఖాసిం వలి . మాచపురం గ్రామంలో ప్రతి గడప గడప తిరుగుతూ బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అవినీతికి - అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలలో, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన వైసిపి పార్టీని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, రాబోయే ఎన్నికల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రావాలంటే, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవాలన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఎస్సీ ,బీసీ, మైనారిటీలకు అండగా నిలుస్తూ వారి అభివృద్ధికి పాటుపడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.తెలుగుదేశం ప్రభుత్వంలో మైనార్టీలకు పెళ్ళికానుక అందించే వాళ్ళం, కానీ వైసీపీ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు ఇచ్చే పెళ్లి కానుక కూడా రద్దు చేసిన నీచుడు జగన్ రెడ్డి. ఆనాడు చంద్రబాబు నాయుడు గారి హయాంలో తెలుగుదేశం ప్రభుత్వంలో రంజాన్ పండుగ సందర్భంగా, ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా ఇచ్చేవాళ్ళం, కానీ ఈ సైకో జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వకుండా అడ్డుకట్ట వేసిన నీచుడు జగన్ రెడ్డి. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీలకతీతంగా, కులాల అతీతంగా బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ ద్వారా అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆచపురం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన తీసుకోచ్చి ప్రజల కష్టాలు తీర్చిన ఘనత జగనన్నదే.

### మరో అవకాశం ఇచ్చి గెలిపించండి.
### వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్.

మదనపల్లె మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) సంక్షేమ పాలన తీసుకోచ్చి ప్రజల కష్టాలు తీర్చిన ఘనత జగనన్నదేనని కావున మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని మదనపల్లె నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో 16వ వార్డు పరిధిలో కౌన్సిలర్ రాజేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నిస్సార్ అహ్మదుకు కౌన్సిలర్ రాజేష్ బాణసంచా, పూలమాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ తన సుదీర్ఘ ప్రజాసంకల్ప యాత్రలో సీఎం జగన్మోహన్ రెడ్డి నిరుపేదల కష్టాలను ప్రత్యక్షంగా తిలకించి, అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల కష్టాలను తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందజేశా రన్నారు. అనంతరం కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మరోసారి వైకాపాను ఆదరించా లన్నారు. తెలుగుదేశం పార్టీ బూటకపు హామీలను నమ్మి



మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 13వ తేదీన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మదులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు,ఎర్రబాబు,నరహరి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ద్దే

### గూడూరు అభ్యర్థి మేరిగా మురళీధర్

నెల్లూరు మే 9(తరణం బ్యూరో )మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను,ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలని వైకాపా అభ్యర్ది మేరిగ మురళీధర్ కోరారు.చిల్లకూరు గ్రామంలో నిర్వహించిన భారీ ర్యాలీ,రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి భారీ సంఖ్యలో ప్రజలు,అభిమానులు తరలివచ్చారు.అడుగడుగునా నాయకులకు ఘన స్వాగతం పలికారు.మండల కేంద్రమైన చిల్లకూరు గ్రామంలో వైకాపా అధ్వర్యంలో బారీ ర్యాలీ,రోడ్ షో జరిగింది. ఈ ప్రచారానికి హాజరైన వైకాపా గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురలీదర్, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా తరలివచ్చారు. దారి పొడవునా జన సందోహంతో నిండిపోయింది. రోడ్ షోలో మేరిగ మురళీధర్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రోడ్ షో అనంతరం అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ...పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఆయనను గెలిపించుకుంటే సంక్షేమ పథకాలు యధావిదిగా అందుతాయన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యేగా గెలిచి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలని



ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి, నందవరంసుబ్బారావు, రాజేష్ రెడ్డి, మునుస్వామి శెట్టి, హరి, సురేష్, అంకయ్య, రవీంద్రా రెడ్డి, కన్నాయ్,కోకోలు చంద్రశేఖర్,గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ప్లాప్...

### స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు
### నెల్లూరుని నెం.1 మోడల్ సిటీగా
### చేయాలంటే నారాయణే రావాలి
### మాజీ మంత్రి నారాయణ కుమార్తె
### డాక్టర్ సింధూర పొంగూరు

నెల్లూరు మే 9(తరణం బ్యూరో )ఆంధ్ర రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అట్టర్ ప్లాప్ అని...ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనను వైసీపీ నాయకులు మరచిపోయారని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర పొంగూరు ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా....ఆమె నెల్లూరు సిటీ 7వ డివిజన్‌లోని నాగేంద్ర నగర్ , సెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా సింధూరకి ప్రజలకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డివిజన్లోని ప్రతీ ఇంటికెళ్లి... టీడీపీ మేనిఫెస్టో ను వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటేసి... నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ సింధూర పొంగూరు మీడియాతో మాట్లాడుతూ..2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణలు ఎంతో శ్రమించి మన రాష్ట్రానికి పరిశ్రమలు, ప్రాజెక్టులను తీసుకువచ్చారన్నారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటన్నింటిని ఆపేసి...టీడీపీ శ్రమను అంతా వృధా చేసిందని మండిపడ్డారు. తెలుగు వారు మన ఆంధ్ర రాష్ట్రంలో తప్ప...ప్రపంచంలో అన్నీ రాష్ట్రాల్లో ఎంతో బాగున్నారన్నారు. ఇటీవల నెల్లూరులో పర్యటించిన చంద్రబాబునాయుడు...నెల్లూరు సిటీ, శ్రీసిటీని, తిరుపతిని ఓ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ చేసి...ఇక్కడుండే వారందరికి మంచి ఉద్యోగాలు కల్పించి...వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా నెల్లూరుని హార్డ్ వేర్ హబ్ లాగా చేస్తామన్నారు. అలాగే నెల్లూరులో యువతీ యువకుల కోసం మళ్లీ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను రీ ఓపెన్ చేస్తామని చెప్పారన్నారు. గత ఐదేళ



్లగా వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఫించనుదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ఏవేవో కుంటుసాకులు చెప్పి ఫించన్లను ఎత్తేశారన్నారు. దీని కారణంగా...ఎంతో మంది నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఫించన్లు సక్రమంగా ఇవ్వకపోవడంతో...వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ...ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతూ నరకం అనుభవిస్తున్నారన్నారు. కొంత మందికి డబ్బులు రాకపోవడంతో ప్రాణాలు కూడా పోగొట్టుకున్న పరిస్థితిని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రధానంగా టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4వేలు పెన్షన్, వికలాంగులకు 6వేల పెన్షన్ ను...ఏప్రిల్ నుంచే అమలులోకి తీసుకువస్తామని చంద్రబాబు వాగ్ధానం చేశారన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇంటికే ఫించను వచ్చేలా ప్రణాళికలు రూపొందించారన్నారు. అలాగే పూర్తి అంగవైకల్యమైతే వారికి నెలకి రూ. 15వేలు ఇస్తామని చెప్పారన్నారు. బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీల వర్గాల వారందరిని 50 ఏళ్లకే ఫించనుకు అర్హులయ్యేలా చూస్తామన్నారు. భారతదేశంలోనే...హైదరాబాద్ ని ఒక మహానగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. అదే విధంగా... నెల్లూరుని కూడా భారత దేశంలోనే నెం.1 మోడల్ సిటీగా మార్చేందుకు నారాయణ, వేమిరెడ్డిలు ఉన్నారన్నారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా నారాయణను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మలసాల నివేదిత మహిళలతో ఆత్మీయ సమావేశం

**.. బొడ్డేడ శివ**

(అనకాపల్లి.మే09,తరణం ప్రతినిధి)ప్రజా సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మళ్ళీ పట్టం కట్టాలనే ఉద్దేశంతో అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కు మద్దతు గా గురువారం రాష్ట్ర గవర కార్పొరేషన్ బొడ్డేడ శివ ఆధ్వర్యంలో తన నివాసం నందు మహిళలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో మలసాల నివేదిత భరత్ మాట్లాడుతూ మహిళా పక్షపాతి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రతి పథకం,ఏ విధంగా పేద ప్రజలకు ఆసరా అయిందో, ఈరోజు సమాజంలోని ఒక సమానత్వు తీసుకువచ్చినటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ తీసుకొచ్చుకుంటే కనుక ప్రజలకు అత్యంత చేరువుగా ప్రభుత్వం ఉంటుందని,భరత్ కి తోడు నిలిస్తే మహిళల కుటుంబాలలో ఉండే సమస్యలను,ఒక కుటుంబ సభ్యురాలుగా భావించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని,చదువుకున్న పిల్లలకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని,ప్రైవేటు సంస్థల్లో అయినా ఉద్యోగాలు కల్పించడంలో తన ముఖ్య పాత్ర పోషిస్తాడని,సొంత ఊరిలో పారిశ్రామిక అభివృద్ధి చేయడానికి భరత్ బాల్యం నుంచే వ్యాపారం పై మొక్కువ చూపి,అమెరికా లాంటి అగ్రరాజ్యంలో కూడా తాను వ్యాపారం చేయగలననే సత్తాని చాటి అక్కడి నుంచి సహజ సిద్ధ వనరులతో ఇంధనం తయారు చేయగలిగే సోలార్ ప్లాంట్ ప్రాజెక్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈరోజు ఇలాంటి ఉత్సాహవంతమైన యువకులు అనకాపల్లిలో ఉండటం వలన గ్రామీణ అభివృద్ధి మరింత జరుగుతుందని ప్రజలకు మరింత మేలు చేకూరుతుందని,జగన్ మోహన్ రెడ్డి భావించి తనకు అనకాపల్లికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఇచ్చినందుకు ఈరోజు ప్రజల తనకు తోడుండి ప్రతి ఒక్కరూ కూడా ఒక అవకాశం ఇస్తారని, అవకాశంలో తాను ఒక భాగమై

ఉంటుందని,మలసాల నివేదిత పేర్కొన్నారు.రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ మాట్లాడుతూ విద్యావంతుడు, యువకుడు సౌమ్యుడు అయినటువంటి మలసాల భరత్ తను చేసే ప్రతి పనిలో గాని, చెప్పే ప్రతి మాటలో గాని మంచి ఉండేలా ప్రజలకు మంచి



జరిగేలాగా అడుగులు వేస్తున్నాడని కల్మషం లేని అతనికి,వెనువెంటే ఉంటే మన అందరి బలము కూడా అతన్ని చట్టసభల్లోకి తీసుకు వెళ్లే దిశగా మనందరం ప్రయత్నించాలని ప్రతిపక్షంలో ఎంతటి అనుభవజ్ఞులైనప్పటికీ కూడా భరత్ కున్న సదుద్దేశం ఎవరికీ లేదని ప్రజలు విశ్వసించే ఉద్దేశంలో లేరని తెలిపారు,శ్రీ సూర్యనారాయణ దేవాలయ చైర్మన్ మరియు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కేఎం నాయుడు మాట్లాడుతూ భరత్ కి రాజకీయ అనుభవం లేదని ప్రతిపక్షాలు చేసే హేళన ఖండిస్తూ భరత్ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగినటువంటి కుటుంబంలో నుంచి వచ్చాడని, చిన్నప్పటి నుంచే రాజకీయాలు చూస్తూ పెరిగేడని,తన అత్తమామలు కూడా రాజకీయంలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేశారని, ఈరోజు భరత్ లాంటి వ్యక్తికి మనం కొత్తగా రాజకీయాలు నేర్పించాల్సిన అవసరం లేదని,భరత్ చేసే పనిలో మంచిని చూడాలి ఆ మంచి లో మనందరం ఉండాలని,భరత్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహిళలని అభ్యర్థించారు. డాక్టర్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మోసపు హామీలు నమ్మవద్దని ...మళ్ళీ మన జగనన్న ని ముఖ్య మంత్రి గా వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి భరత్ ని ఎంఎల్ఏ గా గెలిపించుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ బొడ్డేడదుర్గ లక్ష్మి,నడుగట్ల మధు,శఠగోపం క్రాంతి కుమార్...శ్రీధారాల మనోజ్ కుమార్,వాసుపల్లి తాతయ్యలు,పిల్లా రాజు,మున్నూరు శ్రీను,ఆదారి బుచ్చి రాము,శంకర్,ఆనంద్,కొన దుర్గా ప్రసాద్ రాయవరపు జోగురాజు మరియు అత్యధికం గా డ్వాక్రా మహిళలు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం.



కమలాపురం, మే 9(తరణం విలేఖరి) కమలాపురం లో నీ 16 వ కౌన్సిలర్ ఏరియాలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు శ ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలి. అని చైతన్య రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాది రామయ్య., మల్లికార్జున శెట్టి,. కామిశెట్టి రమణ, శ్రీనివాసుల రెడ్డి. పల్లె రామ సుబ్బారెడ్డి,. అజ్మతుల్లా కౌన్సిలర్ పాల్గొన్నారు.

# పెండ్లిమర్రి పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలన

### జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్



కడప మే 9 (తరణం క్రైమ్ రిపోర్టర్) జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్న మాచనూరు, చౌటిపల్లి, కొండూరు, తుమ్మలూరు, ఉలవలి పల్లి గ్రామాలను జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ గురువారం సందర్శించి ఆయా ప్రాంతాలలోని ప్రజలతో ముఖాముఖి మాట్లాడి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించామని, తాము అండగా ఉన్నామని ప్రజల్లో భరోసా కల్పించారు.అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంట కడప రూరల్ సి.ఐ నాగరాజు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికలపై అధికారులకు శిక్షణ.

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి. హరి ప్రసాద్.




మదనపల్లి మే 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లెలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నందు 164 మదనపల్లె అసెంబ్లీ, మరియు రాజంపేట పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న దృశ్యా ట్రైనీ ఐపీయస్ అధికారులు మరియు సెక్టోరల్ అధికారులతో ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు అవగాహనా మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సి. హరి ప్రసాద్ తెలిపారు. గురువారం మదనపల్లె శాసన సభ నియోజకవర్గం లోని బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల విధులు, బాధ్యత లపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖ లకు చెందిన అధికారు లు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన తిప్పనూరు టిడిపి మాజీ సర్పంచ్ , ఉప సర్పంచ్

కర్నూల్ మే 09 తరణం బ్యూరో ఎమ్మిగనూరు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్ గార్ల సమక్షంలో గోనెగండ్ల మండలం మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం తిప్పనూరు గ్రామం టిడిపి నాయకులు పి నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ చాకలి మల్లికార్జున, చాకలి రంగన్న ,చాకలి రఘు, చాకలి మర్లజర్, తలారి జయరాముడు, కురవ శ్రీరాములు, లాల్ బాషా, జయప్ప, మాజీ సర్పంచ్ హనుమంతు, నరసింహుడు, రాజబాబు, సుదర్శన్, జయరాజ్,వీరు తో పాటు సుమారు 300 మంది టిడిపి పార్టీని వీడి వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ లో చేరడం జరిగింది. వీరిని శ్రీమతి బుట్టా రేణుక గారు సాధారంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు.లిఈ కార్యక్రమంలో శ్రీరామి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పెద్దారెడ్డి, లక్ష్మీనారాయణ, తిప్పనూర్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కడప నగరంలో ఉన్న స్వదార్ గృహాలు, వన్ స్టాప్ సెంటర్ సందర్శన

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్





కడప, మే 9 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ కడప నగరం వివేకానంద నగర్,ఉక్కయపల్లె లో గల స్వదర్ గృహాలను మరియు వన్ స్టాప్ సెంటర్ ను విజిట్ చేశారు. స్వదర్ గృహాలలో ఉన్న వారితో మాట్లాడారు, వారి జీవన స్థితిగతులు, ఆహారం, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని వ్యక్తపరచవచ్చును అన్నారు, రిజిస్టర్ లను, పరిసరాలను పరిశీలించారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో స్వదర్ గృహాల నిర్వాహకులు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు స్వదర్ గృహాలలో వున్న వారు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కొన సాగాలంటే వైసిపి ఫ్యాన్ గుర్తు కు ఓటు చేయాలి

### జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్



అన్నమయ్య మే 9( తరణంబ్యూరో )రాష్ట్రం ప్రజల కు సంక్షేమం పథకాలతో పాటు అభివృద్ధి కొనసాగాలి అంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ని ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ని అఖండ మెజారిటీ తో గెలిపించాలని అన్నమయ్యజిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు.రాయచోటి నియోజకవర్గం గత ఐదు సంవత్సరాలు గా అన్ని విధాలు గా అభివృద్ధి చెందడానికి అహర్నిశలూ కృషి చేసిన ఘనత ఆయన క్షే చెందుతుందన్నారు.ఈ విషయం గమనించి ప్రతి ఒక్కరు ఒక్క నిమిషం ఆలోచించి ఫ్యాను గుర్తు కు ఓటు వేసి వేయించి తిరిగి జగనన్న ని ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన అనవసరం ఎంతైనా ఉందన్నారు కూటమి అభ్యర్థులు ఇస్తున్న హామీలు నమ్మశక్యం కావన్నారు. అమలుకు సాధ్యం కాని హామీ లు ఇచ్చి ప్రజల ను మభ్య పెట్టడం ఆనవాయితీ గా మారిందన్నారు..13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్

కడప, మే9 (తరణం ప్రతినిధి )కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి- ఎస్. బాబా ఫక్రుద్దీన్ కోర్టు ప్రాంగణం లో ఉన్న న్యాయ సేవా సదన్, కడప నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, పారా లీగల్ వాలంటరీల విధివిధానాలు, పబ్లిక్ యుటిలిటీ సేవలు అయిన రవాణా సేవలు, పోస్టల్ టెలిఫోన్ సేవలు, విద్యుత్ సరఫరా కాంతి లేదా నీరు సేవలు, ప్రజా సంరక్షణ లేదా పారిశుద్ధ్య%శీ%, ఆసుపత్రిలో సేవలు డిస్పెన్సరీ, బీమా సేవ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సంస్థలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా లేదా విద్యాసంస్థలు, హౌసింగ్ మరియు రియల్ ఎస్టేట్ సేవలు, శాశ్వత లోక్ అదాలత్ పార్టీల మధ్య వివాదంలో ఉన్న విషయాన్ని సామరస్యపూర్వక పరిష్కారం ద్వారా లేదా అర్హతల ఆధారంగా పరిష్కరించబడుతుంది అని అన్నారు. పార్టీలు సెటిల్‌మెంట్‌కు రాకుంటే, మెరిట్‌ల ఆధారంగా అవార్డులను ఆమోదించడానికి శాశ్వత లోక్ అదాలత్‌లకు న్యాయనిర్ణేత అధికారం ఉంది అని అన్నారు. ఈ లోక్ అదాలత్‌లు సంబంధిత జిల్లా ప్రధాన కార్యాలయంలో న్యాయసేవాసదన్ భవన సముదాయాలలో పనిచేస్తున్నాయి అని అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987లోని సెక్షన్-22ఏ లో పేర్కొన్న అన్ని సేవలకు సంబంధించి, సేవా లోపం, పరిహారం కోసం క్లెయిమ్ మరియు డబ్బు రికవరీ మొదలైన వాటికి సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ పరిష్కరించగలదు అని అన్నారు. చట్టంలోని సెక్షన్-22ఏ (బి ),



(10) ప్రస్తుతం పది పబ్లిక్ యుటిలిటీ సేవలను నిర్వచిస్తుంది. పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ (10) పదికి సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ నిర్ణయిస్తుంది, నల్సా పథకములు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకురావచ్చును అన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్. శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, పారా లీగల్ వాలంటరీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబుది పెత్తందారుల కూటమి

### 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా బాబు చేసింది శూన్యం
### వైసీపీ 59 నెలల పాలనలో ఇంటింటికీ సంక్షేమం
### సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ కు రెండు బటన్లు నొక్కాలి
### అధికారంలోకి వస్తే రాజంపేటలో వైద్య కళాశాల
### సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



రాజంపేట.మే.9 (తరణం ప్రతినిధి)టిడిపి, జనసేన, బిజెపిలవి పెత్తందారుల కూటమి అని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ళ ముఖ్యమంత్రి పదవీ కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని, అధికారం లోకి రావడానికి బాబు ఎన్ని అబద్ధాలైనా చెబుతాడని, ఆయనో మాయగాడని, 2014 లో ముఖ్యమైన హామీలతో కూడిన కరపత్రాలుపై బాబు సంతకం చేసి ప్రజలను నమ్మించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని గురువారం రాజంపేటలో జరిగిన సిద్ధం బహిరంగ సభలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పై విరుచుకుపడ్డారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచుతూనే మదనపల్లి, రాజంపేట లను జిల్లా కేంద్రాలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు విశ్వసించరని అన్నారు. తన 59 నెలల పారిపాలనలో వివక్షకు తావు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా సుపరిపాలన అందించామని, ఈ సంక్షేమం ఇలానే కొనసాగాలంటే తమకు మళ్లీ ఇంగ్లీష మీడియం చదువులను వ్యతిరేకించినవారు తమ పిల్లలను ఏ పాఠశాలలో చదివిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి 59 నెలల పదవీకాలంలో వివిధ పథకాలకు గాను రెండు లక్షల 70 వేల కోట్లు పేదలకు అందించామని వివరించారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగించామని, ఆరవ తరగతిలో డిజిటల్ బోధన, ఎనిమిదవ తరగతిలో ట్యాబులు, మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, విద్యా కానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పేదల పెద్ద చదువుల కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఆసరా, సున్నా వడ్డీ పథకం వైయస్సార్ చేయూత, కాపు, ఈబిసి నేస్తాలు వంటి పథకాలు ఇవ్వడంతో పాటు మహిళల రక్షణ కోసం మహిళా పోలీసు, దిశా యాప్ ఏర్పాటు చేసి అక్క చెల్లెమ్మల అభ్యున్నతి కోసం వైసిపి పాటుపడిందని తెలిపారు. రాష్ట్రంలో గూడు లేని పేదలే ఉండకూడదన్న సత్సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి అందించామని అన్నారు. కేవలం రాజంపేట మండలంలోని 4 ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చామని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, పగటి పూట 9 గంటలు ఉచిత విద్యుత్తు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. స్వయం ఉపాధికి వైయస్సార్ వాహన మిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, లా నేస్తం ఇచ్చామని, పేదవారి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రూ 25 లక్షలకు పెంచామని, శాస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఆరోగ్య ఆసరా ఇస్తున్నామని, విలేజ్ క్లినిక్ లు, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గ్రామస్థాయిలోనే ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని అన్నారు. 600 రకాల పౌర సేవలు అందించే సచివాలయాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. పింఛ ప్రాజెక్టు ఇప్పటికే 90 శాతం పూర్తయిందని, తాము మరల అధికారంలోకి రాగానే గాలేరు-నగరి ప్రాజెక్టును రైల్వే కోడూరు వరకు తీసుకొస్తామని, అన్నమయ్య డ్యాం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 ఎంపీ స్థానాలలో వైసీపీ ని గెలిపించాలని, మంచికి మారు రూపం గా నిలుస్తున్న అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని, ఉత్సాహవంతుడు, సౌమ్యుడు, యువకుడు అయిన పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాజంపేట ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, మందిరం వేణుగోపాల్ రెడ్డి,మర్రి రవి, విశ్వనాథరెడ్డి, జావిద్, సని శెట్టి నవీన్ కుమార్,పోలీ మురళీమోహన్ రెడ్డి, సుబ్బరాజు వైసిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాలివీడులోజనసంద్రంతో పులకించిన మండిపల్లి ప్రచార ర్యాలీ....

### సుగవాసి, గడికోట,. మండిపల్లికి బ్రహ్మరథం పట్టిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు...





అన్నమయ్య మే 9( తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడు మండల కేంద్రంలోనిర్వహించినమహా ర్యాలీలోజనసంద్రంతో పులకించింది .ఈటిడిపి ర్యాలీలో, కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, మాజీ యంయల్ఏ ద్వారకనాథ రెడ్డిలుమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకుఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరానున్న రోజుల్లో భవిష్యత్తు మనదేనని గాలివీడు ప్రజలను, టిడిపి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన టిడిపి అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి...తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన, జెండా మోసిన ప్రతి కార్యకర్త ఋణం తీర్చుకుంటా : మండిపల్లిప్రజా జీవనంలో ప్రతి విషయంలో తల దూర్చి ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకున్నాడని స్థానిక యంయల్ఏపై మండిపల్లి ధ్వజం...టిడిపి కార్యకర్త, సామాన్య ప్రజలు ఎక్కడైతే దౌర్జన్యానికి, అక్రమ కేసులతో ఇబ్బంది పడ్డారో... అక్కడే వాళ్ళు కాలర్ ఎగరేసే రోజులు త్వరలో ఉన్నాయని భరోసా ఇచ్చిన రామ్ ప్రసాద్ రెడ్డి...స్థానిక యంయల్, యంపీల అధికార సమయమంతా ఇసుక, మద్యం దందాలతో ప్రజా ధనం దోచుకోవడానికి సరిపోయిందని మాజీ యంయల్ఏ ద్వారకనాథ రెడ్డి ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.